# Media Coverage Report

# Personal Protective Equipment (PPE) Project Launch

# At

# Guntur, Andhra Pradesh

# Coverage Table

| S. No. | Publication | Headline | Edition |
|---|---|---|---|
| 1. | Eanadu | Campaign begins for farmers' education | Andhra Pradesh |
| 2. | Vaartha | Campaign begins for farmers' education | Vijaywada, Guntur |

| Publication | Eanadu |
| --- | --- |
| Date | 3rd February 2018 |
| Edition | Andhra Pradesh |
| Page | 09 |

# పురుగు మందుల మోతాదు తగ్గించాలి

## వ్యవసాయ డీడీఏ తిరుపతయ్య

**వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే:** పంటల్లో పురుగు మందుల మోతాదు బాగా తగ్గించాలని వ్యవసాయ శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ తిరుపతయ్య అన్నారు. తెగుళ్ల నివారణకు రైతులు వాడుతున్న మందులో అతి తక్కువ మాత్రమే ఉపయోగపడుతోందని, మిగిలింది వాతావరణంలో కలిసిపోయి హానీ కలిగిస్తోందన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పురుగు మందుల పిచికారీ సమయంలో అన్నదాతలు తీసుకోవాల్సిన వ్యక్తిగత భద్రతపై డూపాంట్, బేయర్, రాలి, సుమోటా, ఆదాం పురుగు మందుల తయారీ కంపెనీలు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పలు సూచనలు చేశారు. కర్షకులు వ్యక్తిగత భద్రతకు అవసరమైన రక్షణ కవచంతో కూడిన కిట్‌ను కొనుగోలు చేసి, ప్రాణహాని నుంచి బయట పడాలని సూచించారు. గుంటూరు, ప్రకాశం, కర్నూలు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో 1.50 లక్షల మంది రైతులు రక్షణ కవచాలు లేకుండా పురుగు మందులు వినియోగిస్తున్నారని తెలిపారు. ఇందులో కనీసం 30 వేల మంది రసాయన మందులు పిచికారీలో రక్షణకు ఉపయోగించే కిట్‌లు ధరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు కట్ జాన్, ఆండ్రూస్, అతిమానవ్, ఎంఎస్. షబ్నం, ఎ. అంజిరెడ్డి, పి. అంజిరెడ్డి, సుబ్బారావు, హరికృష్ణ మాట్లాడారు. అనంతరం పురుగు మందులతో కలిగే నష్టాలపై నృత్య, నాటికల ప్రదర్శనల ద్వారా కళాకారులు వివరించారు.



సూచనలు చేస్తున్న వ్యవసాయ డీడీ తిరుపతయ్య, తదితరులు

| Publication | Vaartha |
|---|---|
| Date | 03rd February 2018 |
| Edition | Vijaywada, Guntur |
| Page | 07 |

# పురుగుమందులను జాగ్రత్తగా వాడాలి

**- వ్యవసాయ డిప్యూటీ డైరెక్టర్ యం తిరుపయ్య**

వట్టిచెరుకూరు,ఫిబ్రవరి2,ప్రభాతవార్త: పురుగుమందులను అన్ని జాగ్రత్తలతో రైతులు తమ పంటలపై పిచికారి చేయాలని వ్యవసాయ డిప్యూటి డైరెక్టర్ యం తిరుపయ్య అన్నారు.మండలంలోని జెడ్‌పి హైస్కూల్ వట్టిచెరుకూరు నందు ఏఫర్ట్-క్రాఫ్‌లైఫ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో "వ్యవసాయంలో రసాయనిక క్రిమిసంహారక మందులు భాధ్యతాయుతంగా వాడకం,భద్రత"వ్యక్తిగత పరిరక్షణ ఉపకరణాలపై అవగాహన సదస్సు కార్యక్రమంను శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా వ్యవసాయ డిప్యూటి డైరెక్టర్ యం తిరుపయ్య మాట్లాడుతూ పురుగుమందులను భాధ్యతగా సరైన మోతాదులో వాడాలని రైతులకు సూచించారు.పురుగుమందులు వాడేటప్పుడు చేతులకు గ్లౌవుజ్‌లను,కళ్ళఆద్దాలను, ఒదులు దుస్తులను ఉపయోగించి శరీరపరమైన, ఆరోగ్య పరమైన సేఫ్టీప్రికాషన్స్ తీసుకోవాలన్నారు. పురుగుమందులను ఉదయం,సాయత్రం వేళలయందు మాత్రమే రైతులు పిఛికారి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో క్రాప్‌లైఫ్ ఇండియన్,ఢిల్లీకి చెందిన అతిమానస మాట్లాడుతూ పురుగుమందులు కోనేట వ్పుడు డబ్బాలపై ఉన్న లేబుల్స్ చూసి వాడేవి ధానాన్ని రైతులు అనుసరిం చాలన్నారు.



ఈ కార్యక్రమం లో క్రాఫ్‌లైఫ్ ఇంటర్నేషనల్, ఇంగ్లాండ్‌కు చెంది న ప్రతి నిధులు కీత్తిజాన్ ,ఆంద్ర వాన్, సబానోలు పాల్గొని ప్రసంగిం చారు.ఈ కార్యక్రమంలో ఏపర్ట్ ఈడి జె.వి మోహనరావు,ర్యాలీస్ కంపెనీకి చెందిన సుబ్బారావు,ఇండోఫిల్ కంపెనీకి చెందిన అంజిరెడ్డి,సుమోటో కంపెనీకి చెందిన ఖాన్,దూ పాయింట్ కంపెనీకి చెందిన శేషు,క్రాఫ్‌లైఫ్ సంస్థకు చెందిన వట్టిచెరుకూరు ప్రతినిధి ఫీల్డ్ కో-ఆర్డినేటర్ నాగరాజు,